## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, నవంబర్ 24: సీపీఎం సూర్యాపేట జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఎంబీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టు పోరాటాలు లేకపోతే పాలకపక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన కొనసాగిస్తాయని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనన్నారు. ప్రజల అభివృద్ధి అజెండా పక్కనపెట్టి, దోపిడీదారుల అనుకూల విధానాలు తీసుకొని దేశాన్ని దివాళా తీయిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లకముందే ఇచ్చిన హామీలు అమలు చేయాలని సూచించారు. జిల్లా కమిటీ సభ్యుడు దండ వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నరసింహరావు, వీరబోయిన రవి, మేకనబోయిన శేఖర్, మద్దెల జ్యోతి, సైదమ్మ, చినపంగ నర్సయ్య, ఎం.రాంబాబు, సాయికుమార్, పిండిగ నాగమణి, మేరెడ్డి కృష్ణారెడ్డి, నాయకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో మహిళ ప్రసవం

శిశువును చూపుతున్న వైద్య సిబ్బంది

మఠంపల్లి, నవంబర్ 24: పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది. మండలంలోని బోజ్యతండాకు చెందిన అజ్మీరా రోజాకు ఆదివారం పురిటి నొప్పులు రావడంతో 108 వాహనంలో హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో పెదవీడు సమీపంలో నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో 108 మెడికల్ టెక్నీషియన్ అశోక్, సిబ్బంది ప్రసవం చేయగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.

## పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

- సీపీఎం మండల కార్యదర్శి శ్రీను

సమావేశంలో మాట్లాడుతున్న మండల కార్యదర్శి శ్రీను

నేరేడుచర్ల, నవంబర్ 24: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను అన్నారు. ఆదివారం మండల పరిధి పెంచికల్‌దిన్నలోని అరిబండి భవన్‌లో ఏర్పాటు చేసిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. నవంబర్ 29న సూర్యాపేటలో నిర్వహించే సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఈ నెల 30 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు జరిగే ప్రతినిధుల మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు మర్రి నాగేశ్వరరావు, మచ్చ సోమయ్య, మామిడి నాగసైదులు, కట్ట మధుబాబు, చలసాని అప్పారావు, ఆరే వెంకటయ్య, అల్వాల శ్రీధర్, బొప్పని రాణెమ్మ, పాలకూరి రాములమ్మ, బోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఐద్వా జిల్లా అధ్యక్షు రాలు వెంకటచంద్ర

హుజూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఐద్వా నాయకులు

హుజూర్‌నగర్, నవంబర్ 24: సూర్యాపేటలో ఈ నెల 29,30, డిసెంబర్ 1వ తేదీన జరగనున్న సీపీఎం తృతీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వెంకటచంద్ర కోరారు. ఆదివారం పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచారంలో జిల్లా కమిటీ సభ్యులు త్రివేణి, రమ, ప్రియాంక, వెంకటమ్మ , రాములమ్మ పాల్గొన్నారు.

## సీపీఎం బహిరంగ సభను జయపద్రం చేయాలి

ధర్మాపురంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

పెన్‌పహాడ్, నవంబర్ 24: ఈ నెల 29న సూర్యాపేటలోని గాంధీ పార్కులో జరిగే సీపీఎం బహిరంగ సభకు కార్మికులు, కర్షకులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ధర్మాపురం గ్రామంలో పోస్టర్ ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి నెమ్మాది లక్ష్మి, శాఖ కార్యదర్శి మోదుగు రవీందర్‌రెడ్డి, ఐద్వా నాయకులు కోక కనకమ్మ, స్వాతి, మానస, లింగమ్మ, లింగయ్య పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నేరేడుచర్ల, నవంబర్ 24: పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో సాయి మణికంఠ జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పలు విభాగాలకు చెందిన వైద్యులు రావుల వెంకటేశ్, అనంత్ నాగ్, ప్రియాంక శిబిరానికి వచ్చిన సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మన సంస్కృతి, సంప్రదాయాలు దేశానికే ఆదర్శం

- భక్తిశ్రద్ధలతో చేసే పూజలు ఫలించాలి
- కార్తిక వన సమారాధనలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

కార్తిక వన సమారాధనలో పాల్గొన్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, సునీత దంపతులు

సూర్యాపేట, నవంబర్ 24 (నమస్తేతెలంగాణ) : మన సంస్కృతి, సంప్రదాయాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాయని, భక్తిశ్రద్ధలతో చేసే పూజలు ఫలించి అందరి కోరికలు నెరవేరాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట సంతోషిమాత అమ్మవారి దేవాలయం సంతోషి రూపాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆత్మకూర్.ఎస్ మండలం నెమ్మికల్ సమీపంలోని సంతోషిమాత ఉద్యానవన ఫల క్షేత్రంలో ఆదివారం కార్తిక వన సమారాధన మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. వేడుకలో జగదీశ్‌రెడ్డి, ఆయన సతీమణి సునీత పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలతోపాటు ఆధ్యాత్మికతలోనూ సూర్యాపేట ముందు వరుసలో ఉంటుందన్నారు. సూర్యాపేటలో ప్రశాంత వాతావరణాన్ని పెంచుకొని ఐక్యతతో అన్ని పండుగలు, ఇతర వేడుకలు సంబురంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక దీపారాధన, పంచామృతాభిషేకాలు, జల దీపోత్సవం, గణపతి, శివ పార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక సంకీర్తనలను ఆలకించగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సామూహిక కార్తిక వన భోజనంలో భక్తులతో కలిసి జగదీశ్‌రెడ్డి దంపతులు ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ వన సమారాధనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం, పార్థివ లింగాభిషేకం, గంగానది దీపోత్సవం, కాశీ నుంచి తెచ్చిన 108 శివ లింగాలతో మహాన్యాస రుద్రాభిషేకం, తులసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, సంతోషి రూపాదేవి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి రామ్మూర్తి, గోపారపు రాజు, సోమశ్రీశైలం, బెలిదె అశోక్, కొత్త మల్లికార్జున్, యమ వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి లింగారెడ్డి, దేవరశెట్టి సోమయ్య, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మండ్లపల్లి మనోహర్, నూకా రవిశంకర్, మహంకాలి ఉపేందర్, బజ్జూరి శ్రీనివాస్, బ్రాహ్మండ్లపల్లి శివప్రసాద్, జగదీశ్వరి, కనకరత్నం, బచ్చు పురుషోత్తం, ఆలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణశర్మ, వంశీ కృష్ణశర్మ తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులకు తగిన గౌరవం కల్పించాలి

పాదయాత్రలో పాల్గొన్న తెలంగాణ మలిదశ ఉద్యమకారులు

- పాదయాత్ర ప్రారంభోత్సవంలో తెలంగాణ ఉద్యమకారులు

సూర్యాపేట టౌన్, నవంబర్ 24: పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు సామ అంజిరెడ్డి, ఉద్యమకారుడు కుంట్ల ధర్మార్జున్ అన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చి వారికి తగిన గౌరవం కల్పించాలని కోరుతూ మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఊరూరా నిర్వహించనున్న పాదయాత్ర ఆదివారం జిల్లా కేంద్రంలోని రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమకారులు 241 కిలోమీటర్లు పాదయాత్రగా గ్రామగ్రామన తిరుగుతూ, ప్రజాప్రతినిధులకు వినతులు సమర్పిస్తూ, ఆఖరుగా భద్రాచలం చేరుకొని ఉద్యమకారులను గుర్తించే సద్బుద్ధిని ప్రభుత్వానికి కల్పించాలని శ్రీరామచంద్రుడికి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొలిదశ ఉద్యమకారుల సంఘం నాయకుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు మిర్యాల వెంకటేశ్వర్లు, కొణతం అప్పిరెడ్డి, కోతి మాధవిమధుసూదన్‌రెడ్డి, ఎస్‌కే యూసుఫ్, కట్టోజు గోపి, మేడెబోయిన గంగయ్య, కొత్తగట్టు యాకయ్య, పాక సోమయ్య, గూడ సాయిగౌడ్, మోర శైలేందర్, ఏర్పుల రాములు, ఎండీ.రహమాన్ అలీ, సామ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం పలకాలి

అర్వపల్లి, నవంబర్ 24: లగచర్లలో గిరిజన రైతులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన దాడిని నిరసిస్తూ, మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు వెళ్లనున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సోమవారం అర్వపల్లి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకాలని పార్టీ జిల్లా నాయకుడు, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## విద్యుత్ స్తంభంపై నుంచి పడి వ్యక్తి మృతి

పెన్‌పహాడ్, నవంబర్ 24: విద్యుత్ స్తంభంపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతిచెందిన ఘటన పెన్‌పహాడ్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వగ్గు బిక్షం (43) ఓ రైతు పొలంలో ఇటీవల బోరు బావిని తవ్వగా దానికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి స్తంభం ఎక్కాడు. తీగలు లాగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. దీంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య శైలజ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## నాటుసారా, బెల్లం పట్టివేత.. ఒకరి అరెస్ట్

చివ్వెంల, నవంబర్ 24: మండలంలోని లక్ష్మీనాయక్ తండా శివారులో నల్ల బెల్లం, పటిక బెల్లంతో పాటు నాటుసారా పట్టుబడింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రాకేశ్ కథనం ప్రకారం.. నల్లగొండ, సూర్యాపేట ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా ఆదివారం తెల్లవారుజామున లక్ష్మీనాయక్ తండా శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలోనే అటుగా వచ్చిన డీసీఎం వాహనాన్ని తనిఖీ చేయగా 2,750 కిలోల నల్లబెల్లం, 40 కిలోల పటిక బెల్లం 40, 10 లీటర్ల నాటుసారా పట్టుబడింది. వాహనంలో ఉన్న నాగయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోగా, మరో ముగ్గురు లునావత్ వెంకన్న, ఉపేందర్, వెంకటేశ్వర్లు వాహనం నుంచి తప్పించుకునట్లు సీఐ తెలిపారు. బెల్లం, నాటుసారా, డీసీఎంను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మరో ముగ్గురి కోసం గాలింపు చేపడుతున్నామని సీఐ వివరించారు.

## కేంద్రం తీరుకు నిరసనగా 26న బైక్ ర్యాలీ

కోదాడలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య

- ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ వెంకటయ్య

కోదాడ రూరల్, నవంబర్ 24: ఈ నెల 26న జిల్లా కేంద్రం సూర్యాపేటలో సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో నిర్వహించనున్న బైక్ ర్యాలీని రైతులు, కార్మికులు విజయవంతం చేయాలని ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ దొడ్డ వెంకటయ్య కోరారు. ఆదివారం కోదాడలోని లాల్‌బంగ్లాలో నిర్వహించిన వామపక్ష రైతు, కార్మిక సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకుల మేదర మెట్ల వెంకటేశ్వరరావు, వి.నరసింహారావు, బొలుల ప్రసాద్, దేవరం వెంకట్‌రెడ్డి, వీరాంజనేయులు, ముత్యాలు, ఉదయగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత

కోదాడ రూరల్, నవంబర్ 24: అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి కోదాడ పట్టణానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని రూరల్ పోలీసులు మండల పరిధిలోని నల్లబండగూడెం శివారు రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద ఆదివారం పట్టుకున్నారు. డ్రైవర్ రావెళ్ల శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు.

## పెండింగ్‌లోని ఉపకార వేతనాలు చెల్లించాలి

పాలకవీడు, నవంబర్ 24: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు పెరుమాళ్ల సతీష్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రూ.4,500 కోట్లకు పైగా పెండింగ్ ఉపకార వేతనాలతో రాష్ట్రంలో ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలలు నడపలేక పోతున్నాయని పేర్కొన్నారు. మరోవైపు చదువు పూర్తయిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లను పొందలేకపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేస్తోందని, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు పదుల సంఖ్యలో చనిపోతున్నా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని, వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించాలని అన్నారు.

## రజక సంఘం మండలాధ్యక్షుడిగా నర్సయ్య

గరిడేపల్లి, నవంబర్ 24: గరిడేపల్లి మండల రజక సంఘం అధ్యక్షుడిగా తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన కొమ్మరాజు నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గరిడేపల్లిలో నిర్వహించిన సంఘం సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు కొమ్మరాజు లక్ష్మయ్య చేతులమీదుగా నర్సయ్య నియామకపత్రం అందుకున్నారు. ఈ సమావేశంలో కొమ్మరాజు వెంకటేశ్వర్లు, నరేశ్, గోపాలం, రాములు, అంజయ్య, మంగళగిరి నాగరాజు, సైదులు, రామకృష్ణ, వెంకన్న, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష

కోదాడ రూరల్, నవంబర్ 24: పట్టణ పరిధిలోని బాలుర ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాల, సెయింట్ జోసెఫ్ సి.సి.రెడ్డి విద్యాలయంలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 608 మంది విద్యార్థులకు గాను 582 మంది హాజరైనట్లు మండల విద్యాధికారి ఎంఏ. సలీంషరీఫ్ తెలిపారు.

## క్రిస్మస్ వేడుకల కమిటీ మెంబర్‌గా జీఎల్ఎం రెడ్డి

మఠంపల్లి, నవంబర్ 24: రాష్ట్ర క్రిస్మస్ వేడుకల ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్‌గా మండల కేంద్రానికి చెందిన గోపు లూర్దుమారెడ్డి నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల క్యాథలిక్ కౌన్సిల్ మెంబర్‌గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా లూర్దుమారెడ్డి ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకల విజయవంతానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కమిటీ మెంబర్‌గా తనను నియమించడంపై సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలపై కళాజాత

నూతనకల్, నవంబర్ 24: రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఆదివారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఈర్ల సైదులు ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి ఉదయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి గంగరాజు, సాంస్కృతి సారథి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం

- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

హుజూర్‌నగర్, నవంబర్ 24: కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక అకాడమీ చైర్‌పర్సన్ డా.అలేఖ్య, ఎమ్మెల్యేలు పద్మావతి, మందుల సామేలు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనారవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, నాయకుడు చెవిటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న తాసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ భవనాలకు, అదే విధంగా రోడ్ల విస్తరణకు గాను అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఆర్డీవో శ్రీనివాసులు, తాసీల్దార్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: హుజూర్‌నగర్ నుంచి మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వరకు రూ.80 కోట్లతో 25 కిలోమీటర్ల మేర చేపట్టనున్న రోడ్డు వెడల్పు పనులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

## గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి రెడ్డి

గణపవరంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి రెడ్డి

కోదాడ రూరల్, నవంబర్ 24: గ్రామాభివృద్ధిలో ప్రజలు పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామానికి రూ.50 లక్షల ఎంఆర్ఆర్ నిధులతో నిర్మించనున్న రోడ్డు పనులకు ఆదివారం ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, తుమాటి వరప్రసాద్‌రెడ్డి, ఇర్ల నారపరెడ్డి, సీతారాంరెడ్డి, సుమన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వం హామీలను అమలు చేయాలి


వన మహోత్సవం సందర్భంగా ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

- మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు

నేరేడుచర్ల, నవంబర్ 24: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మున్నూరు కాపులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన మున్నూరు కాపు కార్తిక వనభోజన మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.3 వేల కోట్ల నిధులు కేటాయించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేయకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం సందర్భంగా ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలోసంఘం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోల నాగేశ్వరరావు, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఊస రఘు, జిల్లా ఉపాధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కల్చరల్ అధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, పట్టణ గౌరవ అధ్యక్షుడు తేరాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు అంబటి నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు ఎన్నం సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌడ సంఘం వన భోజనాలు

సత్యనారాయణ స్వామి వ్రతం చేస్తున్న గౌడ కులస్తులు

చిలుకూరు, నవంబర్ 24: మండల కేంద్రంలో ఆదివారం గౌడ సంఘం వన భోజనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో తొలుత ర్యాలీ నిర్వహించారు. గ్రామ శివారులోని ఓ తోటలో ఉసిరిచెట్టుకు మహిళలు ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## ఉత్సాహంగా కమ్మ సంఘం వన భోజనాలు

జ్యోతి ప్రజ్వలన చేసి వన మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న సంఘం ప్రతినిధులు

నేరేడుచర్ల, నవంబర్ 24: కాకతీయ కమ్మ సంఘం వన భోజన మహోత్సవాన్ని ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక ఎస్‌కేఎస్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మహోత్సవానికి నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి మండలాల్లోని కమ్మ సంఘం నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఆటపాటలతో సందడిగా గడిపారు. అనంతరం సామూహికంగా వన భోజనాలు చేశారు. రావులపల్లి ప్రసాద్, చలసాని శ్రీనివా